జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 14-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8



## శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్



నకిరేకల్ జులై 13. ప్రజా జ్యోతిః

నకిరేకల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కృష్ణ చతుర్థి, సోమవారం, ఆరుద్ర నక్షత్రం ఒకేసారి రావడంతో ఏర్పడిన అరుదైన మహా శివయోగం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు...

మిగతా 2లో...



# ఎదురుచూపులకే పరిమితమా..?

చెరువులు, కుంటలు జలాశయాల పర్యవేక్షణలో కీలకంగా పనిచేసిన సాగునీటి సంఘాలకు గత ప్రభుత్వం మంగళం పాడింది. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నీటి సంఘాల ఎన్నికలపై ప్రకటనలు చేసినా ఆచరణలోకి రావడం లేదు. మళ్లీ సాగునీటి వినియోగదారుల సంఘాల వ్యవస్థను పునర్దరించాలని తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ప్రతిచెరువుకు ఒక సాగునీటి సంఘాన్ని ఏర్పాటు చేయాలని 2025సంవత్సరాన్ని చెరువులు సంవత్సరంగా ప్రకటించి చెరువుల పునరుద్ధరణ, తూములు, కట్టలు, కాలువలు, చెరువుల మరమ్మతులు చేపట్టాలని సూచనలు చేసింది. దీంతో సాగునీటి సంఘాలకు మోక్షం కలుగుతుందని రైతులు భావించారు. ప్రభుత్వం కూడా సానుకూలంగానే ఉన్నట్లుగా కనిపించినా ఆచరణలోకి మాత్రం రాలేదు.

వివరాలు 3లో...

- సాగునీటి సంఘాల ఏర్పాటుకు నిరీక్షణ - పునరుద్ధరించాలని గతంలోనే రైతు సంక్షేమ కమిషన్ సిఫార్సు - 15 ఏళ్లుగా కమిటీలు లేక చెరువుల నిర్వహణ అస్తవ్యస్తం




## ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే లక్ష్యం

- యాదాద్రి జోన్ డీఐజీ
- డి. జోయెల్ డేవిస్
- శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు
- నల్లగొండ పోలీసులకు డీఐజీ ప్రశంసలు.. మరింత మెరుగైన సేవలందించాలని సూచన
- పారదర్శక పోలీసింగ్‌తో ప్రజలకు మరింత చేరువ కావాలి: డీఐజీ

నల్లగొండ జులై 13,(ప్రజా జ్యోతి):

యాదాద్రి జోన్ డీఐజీ డి. జోయెల్ డేవిస్ సోమవారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలో శాంతిభద్రతలు, నేర నియంత్రణ, పెండింగ్ కేసులు, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ తదితర అంశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో డీఐజీ మాట్లాడుతూ..ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన పోలీసింగ్ అందించడం ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని అన్నారు.

మిగతా 3లో...



- దాతలు సహాయం చేసి నా కొడుకుని బతికించండి
- కన్నతల్లి శ్రీలత వేడుకోలు

2లో..

## పుట్టపాక బాలుడు శివకు అంతుచిక్కని వ్యాధి..

లక్షల్లో ఖర్చు

# అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన కౌన్సిలర్



భువనగిరి,జూలై 13:

(ప్రజాజ్యోతి)జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్,సుమయ్య షఫీక్ అహ్మద్ పాల్గొని విద్యార్థి నులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతుఆరోగ్యవంతమైన విద్యార్థులే దేశ భవిష్యత్తు" అనే సందేశంతో వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ ప్రభుత్వ ఆరోగ్య కార్య క్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంతోష్ ఆయుష్మాన్ సిబ్బంది,ధనమ్మ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# పుట్టపాక బాలుడు శివకు అంతుచిక్కని వ్యాధి.. లక్షల్లో ఖర్చు

### దాతలు సహాయం చేసి నా కొడుకుని బతికించండి

### కన్నతల్లి శ్రీలత వేడుకోలు




నల్గొండ జూలై 13, (ప్రజా జ్యోతి ) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన బాలుడు వాసం శివ అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని చేనేత కుటుంబంలో పుట్టిన వాసం శివ వైద్యానికి లక్షల్లో ఖర్చు అవుతుండడంతో ఆ కుటుంబం డబ్బుల కోసం ఆందోళన చెందుతున్నది. దాతలు ముందుకు వచ్చి శివ ప్రాణాలను కాపాడాలని తల్లి శ్రీలత కోరుకున్నది. వివరాలలోకి వెళ్తే గత కొన్ని రోజుల క్రితం అకస్మాత్తుగా ఛాతీ కింది భాగం నుండి కాళ్ల వేళ్ల వరకు పక్షవాతం వచ్చింది. మొదట నల్లగొండలోని రివర్ నిమ్స్ లో చికిత్స అందించడం జరిగింది. తరువాత హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న టీవీస్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ సుమారు రూ. 1.80 లక్షలు ఖర్చయినా వ్యాధికి కారణం గుర్తించలేకపోయారు. ప్రస్తుతం పంజాగుట్ట నిమ్స్ లో చికిత్స కొనసాగుతోంది. ఇంకా పలు పరీక్షలు జరుగుతున్నాయి. ఆ బాలుని తండ్రి గత 12 సంవత్సరాల క్రితమే మృతి చెందాడు. తల్లి వాసం శ్రీలత చేనేత కార్మికురాలుగా రోజు కూలిగా పని చేస్తూ ఆ కుటుంబాన్ని పోషిస్తుంది.వారి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉంది. ఇప్పటివరకు ఉన్న పొదుపు మొత్తం చికిత్సకే ఖర్చు చేశారు. మానవతా దృక్పథంతో దాతలు ఎవరైనా ఉంటే మీకు సాధ్యమైనంత మేరకు చిన్న విరాళం అందిస్తే శివ చికిత్సకు ఎంతో ఉపయోగపడుతుందని బాలుడు తల్లి వేడుకుంటున్నారు. మీరు అందించే సహాయం ఒక జీవితాన్ని నిలబెడుతుందని స్వచ్ఛంద సంస్థలైన అధికారులైన ప్రజాప్రతినిధులైన మీ వంతుగా ఏదో ఒక సహాయం అందించి తన కుమారుడిని బ్రతికించాలని తల్లి ఆవేదన వ్యక్తం చేస్తుంది. సహాయం చేయాలనుకునేవారు ఫోన్ పే/ గూగుల్ పే నెంబర్ 7207776247, అదేవిధంగా పుట్టపాక కెనరా బ్యాంకు అకౌంట్ 3881108000582 ఐఎఫ్ఎస్సి, సి ఎన్ ఆర్ బి 0003881, పేరు వాసము శ్రీలత మీ చిన్న సహాయం కూడా ఈ చిన్నారి ఆరోగ్యానికి కొత్త ఆశను అందిస్తుంది. దయచేసి సహాయం చేయండి.

# ప్రెస్ క్లబ్ ఆఫ్ నిడమనూరు మండల కమిటీ

### -(టీయుడబ్ల్యూజే- ఐజేయు ) ఏకగ్రీవ ఎన్నిక







నిడమానూరు ,జూలై 13(ప్రజాజ్యోతి): ప్రెస్ క్లబ్ ఆఫ్ నిడమనూరు నూతన కార్యవర్గం నియామకం జరిగింది.వివరాలు... అధ్యక్షుడుగా కున్ రెడ్డి బాలకోటి రెడ్డి , గౌరవ అధ్యక్షుడుగా ఒక్కంటి అరుణ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా బత్తుల సూరయ్య నాయుడు(పంతులు), ఉపాధ్యక్షుడుగా ఉమ్మడి వెంకట్ రెడ్డి, కోశాధికారిగా జువ్వి రాజు, సహాయ కార్యదర్శిగా చీదల్ల నరహరి, కార్యవర్గ సభ్యులుగా మొగిలి రవి,అన్నెబోయిన కొండల్ , కంచర్ల రవీందర్ రెడ్డి, బొజ్జ రవి, జేర్రిపోతుల సాయి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సహకరించి మిత్రులకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలియజేశారు.

**-ప్రభుత్వానికి - ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు వ్యవహరించాలి: ప్రెస్ క్లబ్ ఆఫ్- నిడమనూరు కున్ రెడ్డి బాలకోటి రెడ్డి:**ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మీడియా ద్వారా వెలుగులోకి తెచ్చి, ప్రభుత్వం పరిష్కరించేందుకు కృషి చేయాల్సి ఉంటుందని ప్రెస్ క్లబ్ ఆఫ్ నిడమనూరు ( టీయుడబ్ల్యూజే -ఐజేయు )మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కున్ రెడ్డి బాలకోటి రెడ్డి, బత్తుల సూరయ్య నాయుడులు అన్నారు.అదేవిధంగా ప్రజలకు ప్రభుత్వానికి మీడియా వారధిగా వ్యవహరించాలి. మీడియా మిత్రుల సమస్యలను పరిష్కరించుకోవడానికి యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్

నకిరేకల్ జూలై 13. ప్రజా జ్యోతి: నకిరేకల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కృష్ణ చతుర్థి, సోమవారం, ఆరుద్ర నక్షత్రం ఒకేసారి రావడంతో ఏర్పడిన అరుదైన మహా శివయోగం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ విశిష్టమైన రోజున భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



నిడమానూరు,జూలై 13 (ప్రజా జ్యోతి): :జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు నిడమానూరు మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అరవింద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం ఆల్బెండజోల్ మాత్రలను నిడమానూరు ప్రాథమిక వైద్యాధికారి ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులి పురుగుల వల్ల కలిగే నష్టాలు అవి మానవ శరీరంలోకి ఎలా ప్రవేశిస్తాయి. ఆల్బెండజోల్ మాత్రల వినియోగం ద్వారా వాటిని ఎలా నివారించవచ్చు వైద్య ఆరోగ్య సిబ్బంది వివరించారు.మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ , ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులకు 20వరకు విద్యార్థులకు మాత్రలను అందించినట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ,మోడల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నిర్మల, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సోమయ్య,ఆశావర్కర్లు బారెడ్డి అనుషా రెడ్డి,మంగ,తదితరులు ,పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డేలో 28 ఫిర్యాదుల పరిశీలన బాధితులకు న్యాయం చేయడమే పోలీస్ శాఖ లక్ష్యం

### -జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ -ప్రతి ఫిర్యాదుకు న్యాయం జరిగేలా చర్యలు



నల్గొండ టౌన్ జూలై 13,(ప్రజా జ్యోతి ): నల్గొండ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డేలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజల నుంచి వచ్చిన 28 ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు, ఆర్థిక లావాదేవీలు, సివిల్ వివాదాలు, కేసుల దర్యాప్తు పురోగతికి సంబంధించిన సమస్యలను బాధితులు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి ఫిర్యాదును ఓర్పుగా విన్న ఎస్పీ, సంబంధిత అధికారులతో మాట్లాడి కేసుల స్థితిగతులను తెలుసుకుని, చట్టపరంగా పారదర్శకంగా, నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. బాధితులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు సత్వర, పారదర్శక, బాధ్యతాయుత పోలీసింగ్ అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షికంగా విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని,ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.

# రైతులకు నాంపల్లి ఏవో కీలక సూచనలు



**నాంపల్లి, జులై,13(ప్రజా జ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ కేవలం ఏడు రకాల వరి విత్తనాలు బిపిటి 5204, ఆర్ ఎన్ ఆర్ 15048, హెచ్ఎంటి సోనా, కేఎన్ఎం 1638, కేఎన్ఎం 7715 , డబ్ల్యూజి ఎల్ 44, మరియు జై శ్రీరామ్ అనే వరి పంటలను సాగు చేసిన రైతులకు మాత్రమే వర్తిస్తుందని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివ తెలిపారు. ఈ ఏడు రకాల విత్తనాలను అధీకృత విత్తన డీలర్ల వద్ద కొనుగోలు చేసిన రైతులు, బోనస్ పొందేందుకు తప్పనిసరిగా సంబంధిత డీలర్ల వద్ద తమ వివరాలను నమోదు చేయించుకోవాలి. డీలర్ ద్వారా కొనుగోలు వివరాలు నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన బోనస్ వర్తిస్తుంది. నమోదు చేయించుకోని రైతులు బోనస్ పొందే అవకాశాన్ని కోల్పోయే అవకాశం ఉన్నందున, సంబంధిత రైతులు ఎటువంటి ఆలస్యం చేయకుండా వెంటనే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు.

# దైద ఎల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ శ్రేణులు





**మోతె జూలై 13( ప్రజా జ్యోతి):**
మోతె మండలం నామవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్గీయ దైద యల్లయ్య దశ దిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అనంతరం గ్రామ కాంగ్రెస్ కమిటీ సహకారంతో 56,000/- రూపాయలు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది యల్లయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల అండగా ఉంటామని అన్నారు.ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువుల తల్లి కి ఆర్థిక ఇబ్బందులు కాలేజీ లో సీటు ఇప్పించాలని కలెక్టర్ కు వినతి



**నల్లగొండ జులై 13 (ప్రజా జ్యోతి ):**
చదువు కోవాలని ఉన్నా.. చదువు కోవడానికి పేదరికం అడ్డుగా మారింది. దీనికి తోడు విధి కన్న తల్లిదండ్రులను దూరం చేసింది. చదువుకుంటాను సార్.. అంటూ ఆ చదువుల తల్లి కలెక్టర్ ను ఆశ్రయించింది. నల్లగొండ మండలం దండంపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి ధృవిత నాకు నిడమానూరు లోని టి.జి.ఎస్.సి. డబ్ల్యూ.ఆర్.జె.సి కాలేజీ లో సీటు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ధృవిత చిన్నతనం లోనే తల్లిదండ్రులు చనిపోవడం తో అమ్మమ్మ వద్ద పెరిగింది. కనగల్ ప్రభుత్వ మోడల్ స్కూల్ లో 10 వ తరగతి లో ఉత్తీర్ణత సాధించింది. ప్రస్తుతం అమ్మమ్మ , తాత వృద్ధులు కావడం తో ప్రైవేట్ కాలేజీ లో చదివే ఆర్థిక స్తోమత లేదని. నిడమానూరు లోని టి.జి.ఎస్.సి. డబ్ల్యూ.ఆర్.జె.సి కాలేజీ లో ఇంటర్ ప్రథమ సంవత్సరం బై పి సి లో చదవడానికి సీటు ఇప్పించాలని ఆమె కలెక్టర్ ను కోరింది.

# ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే లక్ష్యం..యాదాద్రి జోన్ డీఐజీ డి. జోయెల్ డేవిస్

### శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు

### నల్లగొండ పోలీసులకు డీఐజీ ప్రశంసలు.. మరింత మెరుగైన సేవలందించాలని సూచన

### పారదర్శక పోలీసింగ్‌తో ప్రజలకు మరింత చేరువ కావాలి: డీఐజీ






**నల్లగొండ జులై 13,(ప్రజా జ్యోతి ):**
యాదాద్రి జోన్ డీఐజీ డి. జోయెల్ డేవిస్ సోమవారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలో శాంతిభద్రతలు, నేర నియంత్రణ, పెండింగ్ కేసులు, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ తదితర అంశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో డీఐజీ మాట్లాడుతూ..ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన పోలీసింగ్ అందించడం ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని అన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ ఉండకూడదని, నేరాలు జరగకముందే ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి కేసులో శాస్త్రీయ ఆధారాలతో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజలవిశ్వాసాన్నిపెంచేలా పనిచేయాలని సూచించారు.నల్లగొండ జిల్లా పోలీసు శాఖ పనితీరును డీఐజీ అభినందిస్తూ, ఇదే అంకితభావంతో ప్రజాసేవ కొనసాగించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, వివిధ విభాగాల డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఈశ్వరమ్మ యాదవ్ పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన యాదవ సంఘం

### -గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళనం కో కన్వీనర్ చందు యాదవ్ం



**నాంపల్లి,జులై,13(ప్రజా జ్యోతి):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా నియమితులైన యాదవుల పెద్దమ్మ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ పై అవమానకరమైన, అనుచిత వ్యాఖ్యలు చేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని నాంపల్లి మండలం గొల్ల కురుమ ఆత్మీయ సమ్మేళనం కో కన్వీనర్ అబ్బనబోయిన చందు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశ్వరమ్మ యాదవ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకొని ఈశ్వరమ్మ యాదవ్ కు మాత్రమే కాకుండా యాదవ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన పేర్కొన్నారు. యాదవ సమాజ గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే ఇలాంటి వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితులలో సహించేది లేదన్నారు.బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి చేసిన ఈ వాక్యాలను వెంటనే సమాధానం చెప్పాలని, లేకపోతే యాదవ జాతి చేయబోయే తీవ్ర పరిమాణాలకు కాంగ్రెస్ పార్టీ ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తక్షణమే క్షమాపణ చెప్పాలి. లేదంటే ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టి యాదవ సమాజం ఐక్యతను చాటుతామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

# ఎదురుచూపులకే ..(మొదటిపేజీ తరువాయి)

**నల్గొండ, జులై 13 :**
గత సంవత్సరం సెప్టెంబర్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నీటి వినియోదారుల సంఘాలకు పూర్వవైభవం తెస్తామని ప్రకటించారు. స్థానికఎన్నికలు ముగిసిన తర్వాత సాగునీటి వినియోగ దారులను ఏర్పాటు చేయడానికి నీటిపారుదలశాఖ అధికారులను నియమిస్తామని ప్రకటించారు. మంత్రి హామీకి తొమ్మిది నెలలు గడిచినా ఆచరణలోకి మాత్రం రాలేదు. రైతు సంక్షేమ కమిషన్ సిఫార్సు, మంత్రుల హామీలు నెరవేరకపోవడంతో రాజన్నసిరిసిల్ల జిల్లాలో సాగునీటి వనరుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. జల వనరుల నిర్వహణ కోసం రైతులను భాగస్వామ్యం చేస్తూ ఉమ్మడి రాష్ట్రంలో 1997లో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో సాగునీటి సంఘాలను ఏర్పాటు చేశారు. నీటిపారుదల సంఘాలు ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో పనిచేశాయి. కానీ నీటి పారుదల శాఖలో మార్పులు చేర్పులు చేస్తూ గత ప్రభుత్వం చిన్ననీటి పారుదలశాఖను నీటిపారుదల శాఖలో విలీనం చేయడంతో చిన్న నీటివనరులను పర్యవేక్షించే వారే లేకుండా పోయారు. దీంతోపాటు గత ప్రభుత్వ హాయంలో అదర్శరైతుల విధానాన్ని రద్దుచేసి రైతు సమన్వయ సమితు లను ఏర్పాటు చేశారు. వారికే చెరువుల బాధ్యతలు కూడా అప్పగిస్తారని భావించినా అచరణలోకి రాలేదు. కొత్త ప్రభుత్వం రైతు సమన్వయ సమితులను రద్దు చేసింది. దీంతో రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఉన్న 666 చిన్న నీటివనరులు, చెరువులు, కుంటలపై మళ్లీ నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించి పర్యవేక్షిస్తారా లేదా నిస్తేజంగా వదిలేస్తారా అనే చర్చ జరుగుతోంది. జిల్లాలో ఉమ్మడి రాష్ట్ర హయాంలో 2010లో నీటిసంఘాల ఓటర్ల సవరణతోనే నిలిచిపోయింది. ఆ తరువాత 2015లో తెలంగాణ ప్రభుత్వం నీటిసంఘాల ఎన్నికల్లో కదలిక వచ్చినా తరువాత నిలిపివేశారు. గత సంవత్సరం సమృద్ధిగా వర్షాలు పడడంతో చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయి. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక చెరువులు, ప్రాజెక్టులు వెలవెలబోతున్నాయి